
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్ధిపేట


ఆదివారం 2 ఫిబ్రవరి 2025


## శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు :రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి


- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ


మిగతా 4లో




## శ్రీనివాస్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్: రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న 14,15వ బ్లాక్ లలో ఉన్న స్థానికల సమస్య అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ పుష్పనగేష్ .బస్తి లో పర్యటించిన అనంతరం బస్తి లో గతంలో ఎప్పుడో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ వల్ల ప్రతి రోజు డ్రైనేజీ నీరు రోడ్ల మీద పొంగి పొర్లుతుంది అని,దాని వల్ల చాల అనారోగ్య సమస్యలు వచ్చి ఇబ్బంది పాలవుతున్నాము అని బస్తి వాసులై తెలుపడంతో వెంటనే నూతన ప్రతిపాదన చెయ్యాలి అని జలమండలి అధికారులకు ఆదేశించిన కార్పొరేటర్.అలాగే సీసీ రోడ్ కొరకు కూడా ప్రతిపాదన చెయ్యాలి అని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించిన కార్పొరేటర్.వారితో పీటర్ సామ్యూల్,సామ్యూల్ వినయ్ కుమార్,మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్,సామ్రాట్,శాంతమ్మ,చాకలి నర్సింహ,సీఎం మల్లేష్,శ్రీకాంత్ నాయక్,శివ కుమార్,హన్మంతు,బైకాన్ నవీన్ యాదవ్,ఈర్ల మహేష్,గోపి,బలరాం తదితరులు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయాలి : సిపి.అనురాధ

- ఆపరేషన్ స్మైల్ లో 83 మందిని పిల్లలను రెస్క్యూ చేయడం జరిగింది
- బాల కార్మికులతో పని చేయించడం నేరం
- 17 మంది యజమానులపై కేసులు నమోదు
- బడి ఈడు పిల్లలు బడులలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- రాష్ట్ర దేశ అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంటుంది


మిగతా 5లో




## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు... - జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలో శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఈరోజు శనివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. మార్కండేయ మహర్షి జయంతిని పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షులు చిలువరి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవములకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ మార్కండేయ మహర్షి కృపతో ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బహుమతులను బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు మేకల జనార్ధన్, గౌరవ అధ్యక్షులు అంబంటి విశ్వనాథం, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్, మేనేజర్ చిల్వరి వెంకటేశం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మాజీ మున్సిపాల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, గోనే శంకర్ మునిపల్లి రమేష్, ఆలయ కర్తలు శివకుమార్, రుమాండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో కళశాల ఊరేగింపు మార్కండేయ జయంతి సందర్భంగా లోపలి కోటలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్ ఆధ్వర్యంలో లోపలి కోట హనుమాన్ మందిరం నుండి మార్కండేయ మందిరం వరకు మహిళలు సామూహిక కళశాల ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్కండేయ జయంతి సందర్భంగా కళాశాల ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆ మార్కండేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ దేవుని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ, నాగారం నర్సింలు, గుణల సత్యం, పోల సురేష్, మునిపల్లి మనోహర్, గజం సురేష్, నాగారం పెంటయ్య, పోలా మనోహర్, వెంకటేశం, పద్మ గణేష్, విశ్వనాథం, నాగారం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 4లో

# అధికారులను అభినందించిన డిఐజి గజరావు భూపాల్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీస్ కమిషనర్ కార్యాలయం, పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ పంపును డిఐజి గజరావు భూపాల్ పోలీస్ కమిషనర్ అనురాధతో కలిసి శనివారం రోజున సందర్శించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని కార్యాలయంలో ఉన్న స్పెషల్ బ్రాంచ్, సిసిఆర్బి, కమాండ్ కంట్రోల్ రూమ్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ పోలీస్ కన్వెన్షన్ సెంటర్, ఎదురుగా విశాలమైన పార్కింగ్ తో అద్భుతంగా నిర్మించడం జరిగిందని తెలిపారు . పోలీస్ కమిషనరేట్ కార్యాలయం పచ్చదనం పరిశుభ్రతతో చాలా బాగుందని అభినందించారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ మెయింటెనెన్స్ బాగుందని అధికారులను అభినందించారు. త్వరలో పోలీస్ పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోనికి తీసుకొని వస్తామని ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించడం జరుగుతుందని సిపి అనురాధ మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంచినీటి సరఫరా వనరులను
## పరిశీలించిన ఏఈ ఈ



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, పిట్టలగూడెం, గాగిల్లాపూర్, నారదాసు గుడిసెలు గ్రామాలలో శనివారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ ప్రవళిక సురక్షిత మంచినీటి సరఫరా వనరులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలని తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గడ్డ వెంకటేశ్వర్లు, భాస్కర్, మిషన్ భగీరథ లైన్మెన్లు, కారోబార్ శ్రీకాంత్ పంపుమెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపుని టిఆర్టిఎఫ్ ఆహ్వానిస్తుంది.

రామాయంపేట మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్ లో రూ. 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపులు ప్రతిపాదించడాన్ని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టీఆర్టీఎఫ్ ఆహ్వానిస్తుంది ప్రణీద్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాత రెజ్యూమ్ లో ఏలాంటి పెంపుదల లేకపోవడం సరికాదని పేర్కొన్నారు. పాత రెజ్యూమ్ లో ఏలాంటి మార్పులు లేకపోవడం వల్ల గృహ నిర్మాణ రంగం, హెల్త్ ఇన్సూరెన్స్, జిపిఎఫ్ లో పొదుపు, ఉన్నత విద్యా రుణాలను నిరుత్సాహపరిచేరకంగా ఉందని, పైరంగాలకు ప్రోత్సాహం ఉపసంహరణ, దేశ ఆర్థిక అభివృద్ధికి అవరోధమని పేర్కొన్నారు. రూ. 12 లక్షల ఆదాయం పైన వారికి రూ. 4 లక్షల నుండే తిరిగి పన్నును ప్రభుత్వం రాబడుతుందని ఇది కనీసం రూ.5 లక్షలకు పెంచాలని, స్టాండర్డ్ డిడక్షన్ రూ.2 లక్షలకు పెంచాలని టిఆర్టిఎఫ్ గట్టిగా డిమాండ్ చేసిందని తెలిపారు. ఇది కేవలం పాత రెజ్యూమ్ నుండి కొత్త రెజ్యూమ్ కు మార్చే ఎత్తుగడలో భాగమే నేటి టాక్స్ విధానమని టిఆర్టిఎఫ్ పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం, గౌరవ కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు, గృహ నిర్మాణ రంగం, మరియు ఆరోగ్య సంరక్షణ మరియు ఉద్యోగుల పొదుపుకు సంబంధించి దేశ ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రతిపాదనల్లో ఈ సహేతుకమైన సవరణలు చేసి చట్టం చేయాలని చేయాలని టి ఆర్ టి ఎఫ్ పక్షాన కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ తెలియజేసారు.



## పేటలో ఘనంగా సామూహిక కుంకుమార్చనలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మార్కండేయ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేటలోని మార్కండేయ మందిరంలో మహిళలు సహస్ర సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.. పూజారి రాయల మహేష్ శర్మ వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల మధ్య మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి కనకరాజు ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాధ్యులు గుజ్జరి అనిల్ కుమార్.. మెదక్ జిల్లా చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు మహంకాళి కృష్ణమూర్తి.. వడిచెర్ల మల్లేశం.. చందుపట్ల లింగం . పడాల సుధీర్.. గుజ్జరి నారాయణ జంగం రాములు అధిక సంఖ్యలో పద్మశాలి సంఘం బాధ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు భూస్టింగ్ ఇచ్చిన కేంద్ర బడ్జెట్ : టి టి డి పి మెదక్ పార్లమెంటు కన్వీనర్ ఇల్లెందుల రమేష్

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: పేద ప్రజలకు బూస్టింగ్ ఇచ్చిన కేంద్ర బడ్జెట్ టిడిపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ ఇల్లెందుల రమేష్, కేంద్ర బడ్జెట్లో రూపాయి 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మకమని ఈ తరహాలో గత ప్రభుత్వాలు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని టిడిపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ ఇల్లెందుల రమేష్ అన్నారు.శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్దేశించి టిడిపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ ఇల్లెందుల రమేష్ మాట్లాడుతూ బడ్జెట్ లో వేతన జీవులకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయం రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు హర్షించాల్సిన విషయమన్నారు. రాష్ట్రంలో రైతులు 50 లక్షల మందికి పైగా రైతు రాష్ట్రంలో రైతులు 50 లక్షల మందికి పైగా రైతు రాష్ట్రంలో రైతులు 50 లక్షల మందికి పైగా రైతులకు ఐదు లక్షల వరకు రుణాలు పొందే అవకాశం దక్కిందన్నారు . బడ్జెట్ తో అనేక రంగాల్లో యువతీ యువకులు కొత్త అవకాశాలు లభిస్తాయని పేదలకు వికసిద్భారత్ మిషన్ ను ముందుకు తీసుకు వెళ్లేలా ఈ బడ్జెట్ తోడ్పాటు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి కి సన్మానం

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో సుదీర్ఘకాలంగా శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తుండడంతో శనివారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ మాజీ పాలకవర్గం గ్రామస్తులతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ కలుపుకుపోయి గ్రామ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సేవలు గ్రామానికి విలువైనవి అన్నారు. సుదీర్ఘ కాలం పాటు గ్రామానికి సేవలు అందించిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జాలపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ రాగుల సంపత్, మాజీ వార్డు సభ్యులు గొడుగు జంపయ్య, దాసరి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమచందర్, అంగన్వాడి టీచర్ పద్మ, గ్రామస్తులు ముస్తఫా, కాశీ రాములు, పోతిరెడ్డి శ్రీనివాస్, జక్కు సతీష్, జక్కు బిక్షపతి, రాజ్ కుమార్, పోతిరెడ్డి కనకయ్య, భాస్కర్ అంజయ్య రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



కొడిపల్లి మేజర్ న్యూస్: కొడిపల్లి మండల కేంద్రం లో శనివారం నాడు శ్రీ మార్కండేయ మహర్షి జయంతిని పురస్కరించుకొని కొడిపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం స్థలం లో నిర్మించిన షెడ్ వద్ద పద్మశాలి పతాకావిష్కరణ మండల అధ్యక్షుడు పిస్కె నర్సింలు చేశారు. అనంతరం మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండాలని కలిసున్నప్పుడే మనం అనుకున్న పనులు సాధించుకోవచ్చు అని అన్నారు. త్వరలోనే మార్కండేయ దేవాలయం నిర్మించుకోవాలని దానికి కావలసిన పనుల కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామని డాక్టర్ పురుషోత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా యువత ఉపాధ్యక్షుడు సంభారపు తిరుమలేష్, డాక్టర్ పురుషోత్తం, బొద్దు పెంటయ్య, పద్మ దుర్గయ్య, పోల ప్రభాకర్, సగ్గెం భీమేష్ , మంత్రి కృష్ణ, వెంకటయ్య, నర్సింలు, పిచుక శ్రీనివాస్, పోల పురుషోత్తం, పోల నవీన్, ఎస్ శ్రీనివాస్, పి శ్రీనివాస్, పి శ్రీను, పోల లక్ష్మణ్, పద్మ సత్యనారాయణ, తిరుపతి, నరేందర్, మంత్రి గంగారాం, ఆర్ఎంపీ వైద్యులు శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ లోని లక్ష్మి గార్డెన్స్ లో క్రిస్టియన్స్ అండ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి గారు.నియోజకవర్గ క్రిస్టియన్ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం,అలాగే రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ ప్రశాంత్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ గారు జనరల్ సెక్రెటరీ జోసెఫ్ గారు మరియు సభ్యుల ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా పదేండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో క్రిస్టియన్ మైనార్టీలకు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తింటి అంజయ్య,తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమి రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్,తెలపూర్ మాజీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలిచే పత్రిక సూర్య దినపత్రిక

### - సిఎస్సి ఫర్టిలైజర్ షాప్ ప్రొప్రైటర్ మానాల సాయిబాబు

కోహెడ మేజర్ న్యూస్:ప్రజల పక్షాన నిలిచే పత్రిక సూర్య దినపత్రిక అని సిఎస్సి ఫర్టిలైజర్ షాప్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిఎస్సి ఫర్టిలైజర్స్ షాప్ లో 2025 సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుదినం జనస్వరం నినాదంతో ప్రజల పక్షాన నిలిచిందన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సమస్యలను పరిష్కరిస్తుందన్నారు.కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో పత్రికల కృషి అభినందనీయం అన్నారు. నిజాలని వెలికి తీసి ఉన్నత స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో



సూర్య రిపోర్టర్ వట్టిపల్లిశ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మెతుకు లింగారెడ్డి,తాడిచెట్టి రాజు,మహేందర్,శేఖర్,బాబు, బైరి నరసయ్య,రాజమౌళి,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## షాహిద్ అల్లా దర్గా ఉరుసు ఉత్సవాలు

సూర్య మేజర్ న్యూస్ టేక్మాల్ : విజయవంతం చేయాలని మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ షేక్ మజహర్.. కోరారు మెదక్ జిల్లా టేక్మాల్ మండలం లో ఆదివారం నాడు సాయంత్రం ఉ రుసు ఉత్సవాలు నిర్వహించినట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హసేని హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుకున్నట్లు పేర్కొన్నారు భగవంతుడు దిష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటిచెప్పిన హజరత్ షాహిద్అల్లా ఖాద్రి ఉరు ఉత్సవాల్లో ఈనెల 2, 3 ,4 ,వ తేదీన టేక్మాల్ దర్గాలో ఆశ్రయంలో జరుగుతాయి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సంప్రదాయంగా జరుగుతాయన్నారు టేక్మాల్ కేంద్రంలోని కింది వీధి నుంచి గ్రంధం చాదర్ ను ప్రత్యేక ప్రార్థనలతో ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాలో సమర్పిస్తారు దర్గాను రంగురంగుల విద్యుత దీపాలతో అందంగా అలంకరిస్తారు ఉ త్సవాలకు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అందరూ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్



చైర్మన్ షేక్ మజహర్.

## సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రతాప్ రెడ్డి - *36 మంది లబ్ధిదారులకు అందజేత*



గజ్వేల్ మేజర్ న్యూస్: నియోజకవర్గం లోని వివిధ మండలాల చెందిన దాదాపు 36 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న 36 మంది లబ్ధిదారులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులు మంజుల ప్రవీణ్, నెమటోరి కనకలక్ష్మి, రేఖ, సులేమాన్, స్వరూప, ఉప్పరి మల్లేష్, చిలకమ్మా, స్వప్న, రాములు, షబానా బేగం, సుష్మ, చీర్ల ఆంజనేయులు, మహిపాల్, నాగరాజు, జయ, సంజీవులు, స్వామి, బాదావత్ రాములు, స్రవంతి, కృష్ణారెడ్డి, మల్లేశం గౌడ్, సంతోష్, నక్కలపల్లి ఆంజనేయులు, సత్యనారాయణ, సీఎం రిలీఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడంలో సైతం కోతలు విధిస్తుందన్నారు. లబ్ధిదారులకు తక్కువ మొత్తంలో మంజూరు చేయడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. బయట అప్పుచేసి ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ మీద ఆధారపడిన ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము వారి వడ్డీలకు కూడా సరిపోవడంలేదని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. పేద ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి పక్షపాతం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకున్న వారికి గరిష్ట మొత్తంగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నవాజ్ మేరా, మండల అధ్యక్షుడు బెండ మధు, వేలూరు వెంకట్ రెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు రవి, పంబాల శివ, కో ఆప్షన్ ఉ మర్ నాయకులు అహ్మద్ బిక్షపతి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ ను తిరిగి ప్రారంభించాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంజిత్ రెడ్డి




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ను తిరిగి ప్రారంభించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ని చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించినట్లు తెలిపారు. గతంలో 90 మందితో నడిచిన ఎస్సీ హాస్టల్ ప్రస్తుతం తాళాలు వేసి మూతపడి ఉందని అన్నారు. జిల్లా ఎస్సీ డిడి అధికారులు హాస్టల్లో సందర్శించి గ్రామాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులు హాస్టల్లో చేరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వెంటనే హాస్టల్ తిరిగి ప్రారంభించాలని లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాహుల్, తాడూరి భరత్ కుమార్, రాకేష్, అరవింద్, భరత్, చిన్న సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ వెంకటేశం అన్నారు. శనివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షించిన అనంతరం వారికి అల్పాహారంను అందించారు. పరీక్షలంటే భయాందోళనలు చెందవద్దని, లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దిరాములు, ఎమ్మార్సీ సిబ్బంది సంపత్రెడ్డి తదితరులున్నారు.



## స్త్రీ నిధి రుణాలు మంజూరు జాప్యం ఎందుకు?

తూప్రాన్ మేజర్ న్యూస్ : గ్రామీణ మహిళా సంఘంలో ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని రుణాలను సులభంగా, సతవరమే అందించాలని ఓ వైపు ప్రభుత్వం అధికారులను పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ క్షేత్ర స్థానంలో మాత్రం అధికారుల తీరు మారడం లేదు. తూప్రాన్ మండలంలోని దాతర్ పల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యురాలు కొలిచెలిమె దుర్గ రూ.లక్ష స్త్రీ నిధి రుణం అడిగినప్పటికీ, సీఏ, ఇతర అధికారులు లోన్ లేదు ఏం లేదు అంటూ దబాయిస్తున్నారని గ్రామ యువజన సంఘం నాయకుడు కొలిచెల్మె లక్ష్మణ్ ఆరోపించారు. వెంటనే రూ. లక్ష రుణాన్ని మంజూరు చేస్తే, తాను స్వయం ఉపాధి పొందేందుకు వీలవుతుందని, ఇప్పటికైనా మహిళా గ్రూపు సంఘాల భాధ్యులు, అధికారులు స్పందించిన రుణాన్ని మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త లక్షణ్ డిమాండ్ చేశారు.

## తాహసిల్దార్ కు బిజెపి నాయకులు సన్మానం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సుజాత ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన మండల బిజెపి అధ్యక్షుడు అనుమల సంపత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు బోనాల రాజు,బిజెపి శ్రేణులతో కలిసి తాహసిల్దార్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో జిల్లాకౌన్సిల్ మెంబర్ గౌరారం కృష్ణ,మోర్చా అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు సున్నం అశోక్,ఎలాగారి అజయ్య,ఈగ శ్రీనివాస్,రాజయ్య,కూరెల్ల నాగేందర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అసత్య ప్రచారాలు మానుకోవాలి

### సోషల్ మీడియా మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పాతూరి అంజిరెడ్డి అనే రైతు తన తల్లి పాతూరి గాలవ్వ పేరున ఎల్టి లోను గతంలో పూర్తిగా కట్టేసి ఎకౌంట్ క్లోజ్ చేసిన విషయం అలాగే క్రాఫ్ లోను 60000 డిసిసి బ్యాంకు ద్వారా తీసుకుని దానికి 2023 డిసెంబర్ వరకు రుణమాఫీ లో 62000 పోగా మిగిలిన మొత్తం 16205 రూపాయలు మిత్తిలు చెల్లించాలని అధికారులు కోరగా వారిపై దూషణలు చేస్తూ పత్రికా సోదరులకు తప్పుడు ప్రచారాన్ని అందించి అధికారులు నా దగ్గర లంచం అడుగుతున్నారని మాధ్యమికాల్లో తప్పుడు ప్రచారాలు చేయడం సరైనది కాదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ మెన్ శేర్ల కైలాసం వైస్ చైర్మన్ కాల్వ నరేష్ లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం తప్పుడు సంకేతలతో సోషల్ మీడియా లో ప్రసారం చేయడం వల్ల రైతులను తప్పు దారి పట్టించడం సరైనది కాదని అన్నారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎంతోమంది సభ్యత్వంతో కూడుకున్న రైతులు ఉన్నారని రైతులను తప్పు ద్రోవ పట్టించవద్దన్నారు.

## గంగపుత్ర సంఘం హనుమాన్ దేవాలయానికి విరాళం




తూప్రాన్ మేజర్ న్యూస్ : శివంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ దేవాలయానికి కొంతాన్ పల్లి గ్రామ సీనియర్ నాయకులు తాజామాజీ 4వ వార్డు లీడింగ్ వార్డు మెంబర్ గుండు శంకర్ ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం సభ్యులు వారి సొంత నిధుల నుండి 50,111 రూపాయలు విరాళంగా గుడికి అందజేశారు. ఈ సందర్భంగా కొంతాన్ పల్లి గ్రామ గంగపుత్ర సభ్యులు మరియు వార్డు మెంబర్ గుండు శంకర్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని అత్యంత మహిమాన్వితమైన శ్రీరామాంజనేయ దేవాలయ పునర్నిర్మాణానికి తమ వంతు సాయంగా గంగపుత్ర సంఘం తరపున 50,111 రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని తెలిపారు. ఆ రామాంజనేయ స్వామి ఆశీస్సులు గంగపుత్ర సంఘం కుటుంబ సభ్యులందరికి ఉండాలని, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గంగపుత్ర సంఘం దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు పెంటం శివరాములు, గుండు వెంకటేష్, మంగిని పల్లి ఆనంద్, పెద్దిపల్లి వెంకటేష్, పెద్దిపల్లి రాములు, జుంగం ముత్యాలు, పెద్దిపల్లి రమేష్, మంగినిపల్లి మహేష్, పెద్దిపల్లి అంజయ్య, గుండు వేణు, పెంటం సత్తయ్య, పెద్దిపల్లి లక్ష్మణ్, గుండు నగేష్, మంగినిపల్లి అంజనేయులు, ఎర్రబోయిన గోపాల్ మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు చెల్లి వెంకటేష్, ఉప్పరి నర్సింలు, గడీల నర్సింలు, గంపలి శ్రీనివాస్, ఈరబోయిన భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### :రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.... శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటీ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని



అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ , మెదక్ జిల్లాలో ఎన్నికలనియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మెదక్ జిల్లా సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు. అధికారులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు.సామాజిక



కార్యక్రమాల్లో , సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అదికారులు పాల్గొనలన్నరు.అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోచారం గ్రామం వెళ్లే రహదారి బిటి రోడ్డు పనులు ప్రారంభం

**- పోచారం గ్రామ ప్రజల కోరిక తీర్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు**

**- బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు**



పుల్కల్ మేజర్ న్యూస్బీ మండల పరిధిలోని పోచారం గ్రామం కు వెళ్లే రహదారి గత 15 సంవత్సరాలుగా మొత్తం గుంతలమయం అయి గ్రామానికి పోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు దీనితో ఎన్నోసార్లు అధికారులకు చెప్పి విసిగిపోయారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మంత్రి దృష్టికి గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లడంతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో మొదటి సంవత్సరంలోనే ప్రజల ఇబ్బందులను గుర్తించి బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యే విధంగా అధికారులకు ఆదేశించారు దీనితో టెండర్లు వేసిన అధికారులు వెంట వెంటనే పనులు ప్రారంభించి శనివారం పోచారం గ్రామం నుండి బస్వాపూర్ చౌరస్తా వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభించారు దీనితో పోచారం, ముద్దాయి పేట, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు రహదారిని బాగు చేసి మా కష్టాలు తీర్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు ఎల్లవేళలా రుణపడి ఉంటామని ప్రజలు కొనియాడారు. . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి ,గ్రామ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు కల్లపల్లి బాలరాజ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపల్లి రాజు, బేతాళ, దప్పు రాజు, బాబులు, మాజీ వార్డ్ మెంబర్ శంకర్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు మెడల్స్ం ప్రశంస పత్రాల బహుకరణ...

**- పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు ఐఐటీ–జెఈఈ/నీట్/ఒలింపిడ్– జనవరి –25 పాఠశాల స్థాయి పరీక్ష ఫలితాలలో తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ జీనియస్ స్కూల్ ఆఫ ఎక్స్ లెన్స్ ఐఐటీ –జెఈఈ/నీట్/ఒలింపిడ్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నందుకు అభినందించారు. భవిష్యత్తులో కూడా పాఠశాలలో అన్ని పోటీ పరీక్షలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రణిత, వైస్ ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై కొత్త కమిషనర్ నజర్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులను కొత్త కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. స్థానిక పోచమ్మ బస్తీలో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్లతో పాటు పారిశ్రామిక వాడలోని నెక్టర్ పరిశ్రమ సమీపంలోని పార్కును అదేవిధంగా వైయస్ఆర్ కాలనీలోని పార్కులను పరిశీలించారు. అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకుండా సాధ్యమైనంత త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ హై స్కూల్లో

### స్వయం పరిపాలనా దినోత్సవం



సిద్దిపేట:మేజర్ న్యూస్:సిద్దిపేట పట్టణంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్లో శనివారం స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులై సాటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు.ఈ సందర్భంగా స్వయం పరిపాలనా దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు పాఠశాల కరస్పాండెంట్ సెల్వరాజ్,ప్రిన్సిపాల్ రేచల్ అనితలు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ గా అభినంద్ రాజు,ప్రిన్సిపాల్ గా పర్వానాజ్,ఎంఈఓగా హరీష్,డిఈఓగా ఇష్తాకర్ లు విధులు నిర్వహించారు.కాగా తదితర ఉపాధ్యాయ భాధ్యతలను వివిధ తరగతుల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చక్కగా పోషించారు.

# దుబ్బాక నియోజకవర్గం కు నిధులు మంజూరు చేసిన

### : తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యుల సీతక్క

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గంలో వివిధ మండలాలకు నిధులు మంజూరు చేసిన తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు దన్యావాదాలు తెలిపిన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవ తో మంత్రి సీతక్క నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

దుబ్బాక. మండలం రామక్కపేట వయా ధర్మాజీపేట కు బి టి రోడ్డుకు రెండు కోట్ల 24 లక్షల 50 వేల రూపాయలు. అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ మిర్ దొడ్డి వయా మోతే కాసులాబాద్ 3 కోట్ల 43 లక్షల 75.000 వేలు. అక్బర్ పేట- భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి దౌల్తాబాద్ వయా జంగపల్లి, కోటి 50,000 వేలు. తొగుట మండలం. మగ్రికుంట, గుడికందుల వయా వరదరాజు పల్లి రెండు కోట్ల 16 లక్షలు. తొగుట మండలం తుక్కాపూర్. లింగంపేట్ వయా కాన్గల్ కోటి 66 లక్షల 50 వేలు.పై గ్రామలలో రోడ్డు మరమ్మతులకు మొత్తం 10 కోట్ల 51 లక్షల 25000/- నిధులు మంజూరు చేశారనందుకు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్కకు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయాలి : సిపి.అనురాధ

*● ఆపరేషన్ స్మైల్ లో 83 మందిని పిల్లలను రెస్క్యూ చేయడం జరిగింది ● బాల కార్మికులతో పని చేయించడం నేరం ● 17 మంది యజమానులపై కేసులు నమోదు ● బడి ఈడు పిల్లలు బడులలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ● రాష్ట్ర దేశ అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంటుంది*



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఆపరేషన్ స్మైల్-XI పూర్తయినందున శనివారం రోజున సిపి అనురాధ మాట్లాడుతూ 1 జనవరి 2025 నుండి 31 జనవరి 2025 వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-XI పోలీస్ అధికారులు సిబ్బంది మరియు జిల్లా , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, , ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు సిబ్బందితో నెల రోజులపాటు రిస్క్యూ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు.రిస్క్యూ ఆపరేషన్ లో (83) మంది, మగవారు 56 మంది ఆడపిల్లలు 27 మంది, పిల్లలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్, నేపాల్, బీహార్, కర్ణాటక, ఝార్కండ్,రాష్ట్రాలకు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు మరియు బంధువులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.బాల కార్మికులతో పనిచేయించుకుంటున్న యజమానులపై జిల్లాలో 17 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రిస్క్యూ చేసిన వారిలో కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో పనిచేస్తూ పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులను మరియు బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగిందనీ అన్నారు. బాల కార్మికులతో పని చేయిస్తున్న వారిపై సంబంధిత షాపు యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిద్దిపేట డివిజన్ పరిధిలో మగ పిల్లలు 29 మంది, ఆడపిల్లలు 16 మంది బాల కార్మికులు,గజ్వేల్ డివిజన్ పరిధిలో మగ పిల్లలు 19 మంది, ఆడపిల్లలు 10 మంది బాల కార్మికులు,హుస్నాబాద్ డివిజన్



పరిధిలో మగ పిల్లలు 08 గురు, ఆడపిల్లలు 01 బాల కార్మికులు.ఆపరేషన్ స్మైల్-XI విజయవంతం చేసిన నోడల్ అధికారి సిసిఎస్ ఏసిపి యాదగిరి, వివిధ డిపార్ట్మెంట్ అధికారులను సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.2024 జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్-XIలో 85 మంది బాల కార్మికులను రిస్క్యూ చేయడం జరిగిందన్నారు. మగ పిల్లలు 71 మంది, ఆడపిల్లలు- 14 మంది, బాల కార్మికులతో పని చేయిస్తున్న యజమానులపై 09 కేసులు నమోదు చేయడం జరిగిందనీ చెప్పారు.సంవత్సరం పొడవునా ఏ రోజైనా ఎప్పుడైనా ఎక్కడైనా బాల కార్మికులతో పనిచేయించినట్లు కనబడితే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉ ంచడం జరుగుతుందని తెలిపారు.

# తెల్లాపూర్ లో ఎస్టీపీ నిర్మాణానికి 60 కోట్లు

**- ఫలించిన మెదక్ ఎంపీ రఘునందన్ కృషి - ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ**
**- మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు**
**- తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బి.రాంబాబు**

రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెల్లాపూర్ కి ఎస్టీపీ నిర్మాణం కోసం 60 కోట్ల రూపాయలను మంజూరు చేయించారని తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బి.రాంబాబు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డిలు తెలిపారు. శనివారం తెల్లాపూర్ లో తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సమయంలో తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు అన్ని కాలనీల సమిష్టి సమావేశంలో పాల్గొన్న రఘునందన్ రావును స్థానికులు మురుగునీటి వ్యవస్థ లేక పడుతున్న ఇబ్బందులను వివరించారని తెలిపారు. దీనిపై తాను ఎంపీగా గెలవగానే చర్యలు తీసుకుంటానని ఆనాడు రఘునందన్ రావు మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పలు మార్లు అధికారులతో సమావేశమై సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారని తెలిపారు. అనంతరం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, 2024 ఆగస్టు 3న తెల్లాపూర్లో సెవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి) మంజూరుకు సంబంధించి ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి వినతిపత్రం అందజేశారని చెప్పారు. సమగ్ర మురుగునీటి వ్యవస్థ, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఆవశ్యకతను పూర్తి డేటాతో ఆయనకు వివరించారని తెలిపారు. ఎంపీ తమ దృష్టికి తెచ్చిన వివరాలను పరిగణనలోకి తీసుకుని అన్ని సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం,



60 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎస్టిపి మంజూరు చేస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావుకి, రాష్ట్ర ప్రభుత్వానికి, భారతీయ జనతా పార్టీ తెల్లాపూర్ మునిసిపల్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెల్లాపూర్ ప్రాంతంలోని పారిశుద్ధ్య సమస్యలు తీరి సమగ్రాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు సహాయపడనుందని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, బిజెపి నాయకులు ప్రవీణ్ యాదవ్, ప్రసన్న, కృష్ణ యాదవ్, రాజిరెడ్డి, రిషికేష్, మాణిక్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నికేతన్ పాఠశాలలో స్పోర్ట్స్ కార్యక్రమం
## హాజరైన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధి లోని ఏం.ఐ.జి కాలనీ లో వాణి విద్యానికేతన్ స్కూల్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి . కోవత్తు వెలిగించి కార్యక్రమం నీ ప్రారంభించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు మరియు ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో విద్యార్థులు మరియు సిబ్బంది కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ జయశ్రీ, ఎక్స్ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ వెంకట్ రావు,వైస్ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, సెక్రెటరీ సుబ్బారావు, డైరెక్టర్లు రాములు నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8 లోపు లైసెన్స్ తుపాకులను అప్పగించాలి
## : సిపి.అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ ఉన్న తుపాకులను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ నెల 08 లోపు అప్పగించాలని సిపి అనురాధ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకొని వెళ్లవచ్చునని సూచించారు. ఈ నెల 08 లోపు తుపాకులను అప్పగించనిచో వారిపై ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పారదర్శకంగా విష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు ప్రజా ప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,బేతి మధుసూదన్ రెడ్డి**



మర్క్యాక్ మేజర్ న్యూస్: మండలంలోని పాములపర్తి గ్రామనికి చెందిన మంగి ఎల్లయ్య అనారోగ్యంతో మరణిం చిన విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ శనివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,బేతి మధుసూదన్ రెడ్డి,మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ కరుణాకర్,మేకల శ్రీనివాస్,బాలస్వామి, బాయికాడి వెంకటేష్,తడెం బాబు,సాయికుమార్,నర్సింలు తో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

# గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

- విద్యార్థి దిశ చాలా కీలకం - సమయాన్ని వృధా చేయవద్దు చాలా విలువైంది సమయం
- తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి
- మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యం : గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా



గజ్వేల్ మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ హై స్కూల్ బూర్గుపల్లి విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో మరియు యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించమని సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుద్దామని ప్రతిజ్ఞ చేయించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు.గజ్వేల్ షీ టీమ్ బృందం వారు వచ్చి అట్టి వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, మర ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య మరియు పోలీస్ సిబ్బంది.

# పలువురిని పరామర్శించిన కల్వకుంట్ల వంశీధర్ రావు

సిద్దిపేట మేజర్ న్యూస్:భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు,కే.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు శుక్రవారం సిద్దిపేటలో పర్యటించారు.ఈ సందర్భంగా పలువురిని పరామర్శించి అండగా నిలబడతానని ధైర్యంగా ఉండాలని కోరారు.సిద్దిపేట పట్టణంలోని శ్రీనగర్ కాలనీ వాస్తవ్యులు ఆకుల తార,కనకయ్య దంపతులు మొన్నీమధ్యే రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.పట్టణ వాస్తవ్యులు బాసంగారి సంపత్ సతీమణి గోవిందమ్మ ఈమధ్యే మృతి చెందారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సిద్దిపేట పట్టణ వాస్తవ్యులు కే.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు కిరణ్ గౌడ్ యొక్క తమ్ముడు బాలక్రిష్ణ గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయా కుటుంబ సభ్యులకు తాను ఎల్లప్పటికీ అండగా



నిలబడతానని ధైర్యంగా ఉండాలని సూచించారు కల్వకుంట్ల వంశీధర్ రావు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కే. వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలి

ఈనెల 7న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గజ్వేల్ మేజర్ న్యూస్ : మాదిగలు, మాదిగ ఉపకలాల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన హైదరాబాదులో జరిగే ఎస్సీ వర్గీకరణ కోసం లక్ష డప్పులు వేయి గొంతుకలు కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ ముంపు గ్రామం ఆర్ అండ్ అర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గజ్వేల్ మండల ఉప కార్యదర్శి, గూడూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు వెయ్యి గుంతకల్లు కార్యక్రమానికి ఎస్సీ కాలనీ ప్రజలు వివిధ సంఘాల నాయకులు ప్రతి ఇంటి నుంచి కదిలి అలాగే ఇంటికొక డప్పు తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి అంబేద్కర్ సర్కిల్ వద్ద మాదిగ కులస్తులు అందరూ డప్పులు కొడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యమిస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు గూడూరి బాబు, కార్యదర్శి ఎం రాజు, కోశాధికారి గూడూరి ప్రవీణ్ కుమార్, ఎస్సీ కాలనీ ప్రజలు, వివిధ సంఘాల పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎంపీ క్షమాపణలు చెప్పాలని బిజెపి ఆందోళన



అక్కన్నపేట, మేజర్ న్యూస్ : అక్కన్నపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ పైన కాంగ్రెస్ ఎంపీ పార్లమెంటులో రాష్ట్రపతి పైన మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకుని బేషరతుగా క్షమాపణలు అక్కన్నపేట మండల కేంద్రంలో చెప్పాలని శనివారం బిజెపి పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి జరిగే విధంగా సముచిత స్థానం కల్పిస్తూ ఒక దళిత ఆదివాసీ అయిన ద్రౌపతి ముర్మ్ ను రాష్ట్రపతి చేస్తే అది జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ ఆమె పైన అనుచితమైన వ్యాఖ్యలను చేయడం వారిని అవమానించడమేనని కాంగ్రెస్ పార్టీకి విజ్ఞతకు నిదర్శనమన్నారు.ఒక ఆదివాసి బిడ్డను అవమానపరిచిన సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలని నిరసనగా దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు మండల ప్రధాన కార్యదర్శిలు చెరుకు సంపత్ మడక రవి కుమార్,మండల ఎస్టి మోర్చా అధ్యక్షులు లావుడియా సురేష్ రైనా,గిరిజన నాయకులు తిరుపతి నాయక్. నునావత్ మోహన్ నాయక్. మాజీ సర్పంచ్ లు బానోత్ రవీందర్. రాజ్ కుమార్. భూక్య తిరుపతి. నాయక్ లక్పత్ నాయక్. ప్రవీణ్ నాయక్ సారయ్య లౌడియా రాకేష్ వేణు, శ్రీను, శ్రీకాంత్ కన్నప్ప,జాటోత్ శ్రీకాంత్. సమ్మన్న. జిల్లా కనకయ్య మిట్టపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కు సన్మానం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల తాహసిల్దార్ గా సుజాత బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కిషన్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మధు,కుల పెద్దలు తో మర్యాదపూర్వకంగా కలిసి తాహసిల్దార్ కు శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలోబక్కని యాదగిరి,మల్కి శంకరయ్య,మెక్కరి నర్సయ్య,మల్లగల్ల బాల్ నర్సు,రాజయ్య ముత్తయ్య,చిన్నోళ్ల మలేష్ మల్కి స్వామి,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

## పార్టీకి రాజీనామా చేసిన కీలక నేతలు



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణం లో బి ఆర్ ఎస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాప్ యాదగిరి బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అలాగే రామాయంపేట బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు పార్టీ అధ్యక్ష పదవితో పాటు సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగింది. చింతల యాదగిరి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. గతంలో చేసిన పలు పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, అలాగే రామాయంపేట అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే తమ అనుచరులతోపాటు తమను నమ్ముకుని ఉన్న వారిని కలుపుకొని ఎమ్మెల్యే రోహిత్ రావు సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరన్నట్లు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి రూ.లక్ష విరాళం

- విరాళం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పృథ్వీరాజ్



పటాన్ చెరు మేజర్ న్యూస్....పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి శనివారం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ అధ్యక్షుడు రఘు, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి, గ్రామస్తుల సమక్షంలో పృథ్వీరాజ్ ఆలయ నిర్మాణానికి విరాళం అందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధను ప్రోత్సహించేలా అన్ని మతాల దేవాలయాల అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. గత మూడు తరాలుగా మా కుటుంబం పేదల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తోంది. ఇళ్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మా కుటుంబం చేపట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతోంది. ఇప్పుడు నేనూ మా కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పటాన్చెరు పెద్దల సహకారంతో మరింత సమగ్రంగా ముందుకు సాగుతానని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలు ఆశించే విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పవర్ బోర్ వెల్స్‌ను వెంటనే మరమ్మతు చేయాలి: కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో పాడైపోయిన పవర్ బోర్ వెల్స్ ను వెంటనే మరమ్మత్తు చేయించి వినియోగంలోకి తీసు కుని రావాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ కోరారు. శనివారం ఆయన శివపురి లోని తన కార్యాలయంలో సంబంధిత అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ..పలు చోట్ల బోర్ల రిపేర్ పనులు పెండింగ్ లో ఉన్నాయని త్వరగా వాటిని మరమ్మత్తు పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా నేరేడ్ మెట్, ఓల్డ్ మల్కాజిగిరి లో పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. కృపాపా కాంప్లె క్స్ లో సివరేజ్ కనెక్షన్స్ సమ స్యను పూర్తి చేయాలని కార్పొరేటర్ ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధి కారులు నవీన్, ధనుంజయ్, నాగార్జున, పర మేష్, స్థానికులు రాంసింగ్, శ్రీకాంత్ యాదవ్, రవి, నందుయాదవ్, షికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్‌లో కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో శనివారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి ఏఇ మధురిమ, ఎస్ఎఫ్ఏ అజయ్, మనీషా, వర్క్ ఇన్స్పెక్టర్ నరేందర్, అశోక్ , శశికళ, రామకష్ణ,స్వాతి,భాగ్య, రాజు, బీజేపీ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, శ్రీనివాస్ యాదవ్, నటరాజ్ పాల్గొన్నారు

# పేద మధ్య తరగతికి అనుకూలమైన బడ్జెట్

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డా.వెన్న ఈశ్వరప్ప



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం హర్షణీయం అని తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ డా.వెన్న ఈశ్వరప్ప అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం అన్నారు. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య అన్నారు. మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదని అన్నారు. ఇది సంస్కరణల బడ్జెట్ అని, 2027 నాటికి భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనమని అన్నారు.

# సికింద్రాబాద్‌లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి : వల్లారపు శ్రీనివాస్ టిడిపిలోకి భారీగా చేరికలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సీతాఫలమండి డివిజన్ మాజీ అధ్యక్షులు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 20 మంది యువకులు బౌద్ధనగర్ లోని తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ నివాసంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వారిలో రాచకట్ల హరితేజ, దగుల్ల అరవింద్, సంద్రీ రాహుల్, ప్రకాష్, పులిపాటి గణేష్, సత్యవాడ శ్రీహరి, అయ్యప్ప, జాలా రాజశేఖర్, బొమ్మకంటి సందీప్ కుమార్, కే. నాంగేంద్ర, గోపి వంశీ, గోపి శ్రీకాంత్, జాతరకొండ అనీల్ కుమార్, సన్ని గణేష్, ఎం. అనీల్‌తో పాటు మరి కొందరు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకుడు విజన్‌కి ఆకర్షితులై యువత ఈ రోజు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. చంద్రబాబు ఎప్పటికి కోరుకొనేది ఒకటేనని, రెండు తెలుగు రాష్ట్రాలు భారతదేశం అభివృద్ధిలో ముందుండాలనేది ఆయన చిరకాల కోరిక అన్నారు. ప్రపంచదేశాల్లో తెలుగువారి ఘన కీర్తిని చాటేలా యువత ముందుకు సాగాలన్నారు వల్లారపు శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, చిరంజీవి రాజు, శశిరేఖ, బండి మురళి, చంద్రమోహన్, నాయుడు, పుప్పాల విజయ్, టైలర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రామిక్ నగర్ కాలనీని సమిష్టిగా అభివృద్ధి చేసుకుందాం:మొహమ్మద్ గౌస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మనమంతా కలిసికట్టుగా ఉంటూ మన కాలనీని మరింత అభివృాఎద్ధి చేసుకుందామని శ్రామిక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ పిలువునిచ్చారు. శనివా రం ఆ కాలనీలోని హెడెన్ స్కూల్ ఆవరణ లో శ్రామిక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ లోని పార్క్ స్థలం అభివృాఎద్ధి చేసుకోవడంతో పాటుగా, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, స్ట్రీట్ లైట్స్, సూచిక బోర్డుల ఏర్పాటు తదితర సౌకర్యాలు కల్పించుకుందామన్నారు. మన కాలనీలో ఎన్ని ప్లాట్లు ఉన్నాయో, వాటి సమాచారం తెలుసుకుందామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అబ్దుల్ హమీద్, హేమంత్, కొంతం శ్రీనివాస్ రావు, మొహమ్మద్ ఇస్మాయిల్, అబ్దుల్ రెహమాన్, శ్రీనివాసరావు, రామ్ రెడ్డి, అబ్దుల్ హమీద్, ఆజాద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బీఆర్ఎస్ నేత సూర్యప్రకాష్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ మల్కాజిగిరి సీనియర్ నేత, వెస్ట్ వెంకటేశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షుడు సూర్యప్రకాష్ తన జన్మదిన వేడుకను బంధుమిత్రులు, శ్రేయో భిలాషులు, బీఆర్ఎస్ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, కాలనీ అసోసియేషన్ నాయకుల ఆనందోత్సాహాల నడుమ ఘనం గా జరుపుకున్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంకటేశ్వర్ నగర్ లో నిర్వహించిన ఆయన జన్మదిన వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర నేత, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ హజరై, పూల బొకే, శాలువాలతో ఘనంగా సన్మానించి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేత కేక్ కట్ చేయించి,తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్ జనరల్ సెక్రెటరీ ముత్యం వెంకన్న గౌడ్, పద్మశాలి సంఘం తెఈ రాష్ట్ర అధ్యక్షుడు వాలకాటి రాజ్ కుమార్, కోశాధికారి బి. నవీన్, బీఆర్ఎస్ నాయకులు వేణు, వి.శ్రీధర్, లాలూ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత నిర్వహణ వ్యవస్థలపై అభివృద్ధి పై 5రోజుల వర్క్ షాప్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : ఎంఎస్ఎంఈ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ సూక్ష్మ, చిన్న వాటికి పరీక్ష సేవలను సులభతరం చేస్తుంది. మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఐదు రోజుల నిర్వహణను నిర్వహించాలని ప్రతిపాదించింది. నాణ్యత నిర్వహణ వ్యవస్థలపై అభివృద్ధి కార్యక్రమం (నబుల్ అక్రిడిటేషన్) 10.02.2025 నుండి 14.02.2025 వరకు చదువుకున్న నిరుద్యోగ యువతకు, స్వీయ-ఉద్యోగి, మేనేజర్/నాణ్యత కలిగిన ఉద్యోగులు. శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టడానికి కనీస అర్హత డిప్లొమా/గ్రాడ్యుయేట్. కనీస వయో పరిమితి 18 సంవత్సరాలు. శిక్షణ కార్యక్రమంలో అంశాలు కవర్ చేయబడతాయి: నాణ్యత నిర్వహణ సిస్టమ్స్, ఐసిఓ , నబుల్, బి ఐ ఎస్ వంటి నాణ్యత నిర్వహణ వ్యవస్థల అమలు, లీన్ మేనేజ్‌మెంట్ వంటి క్వాలిటీ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్, 7%ుజ% మొదలైనవి ఈ నాణ్యత నిర్వహణను అమలు చేయడానికి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ప్రధాన లక్ష్యం పని యొక్క రోజువారీ కార్యకలాపాలలో సిస్టమ్స్ మరియు టెక్నిక్స్. విజయవంతమైన తర్వాత శిక్షణ కార్యక్రమం పూర్తయిన తర్వాత భారత ప్రభుత్వ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు దయచేసి పాస్‌పోర్ట్‌తో పాటు దరఖాస్తులను సమర్పించవచ్చు సైజు ఫోటో కాపీ, ఆధార్ జిరాక్స్ 10.02.2025లోపు సి.ఎస్.సుధాకర్, అసిస్టెంట్, డైరెక్టర్ %+తీ-శ్రీ%, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్-టెస్టింగ్ స్టేషన్, ఏ1 ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్ - 500018 మొబైల్ నెం.8056019950/9494959108, వేదిక: శాస్రిత్ ఎంటర్‌ప్రైజెస్, 1-9-20, 3వ అంతస్తు, రామనగర్, 9494959108 సంప్రదించగలరు.

# షబ్బ్ ఏ బరాత్ సందర్భంగా శ్మశానవాటికలు శుభ్రం చేయించాలి : కాంగ్రెస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: షబ్బ్ ఏ బరాత్ పురస్కరించుకుని మౌలాలి 138 డివిజన్ లోని శ్మశానవాటికలను పరిశుభ్రం చేయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు మహమ్మద్ షకీల్, ఫైజల్,వెంకటేష్, అజయ్ తదితరులు మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ రాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. షబ్బ్ ఏ బరాత్ సందర్భంగా స్థానిక ముస్లిం లు శ్మశాన వాటికలలోని తమ పెద్దల సమా ధులను వద్ద దర్శించుకుని ప్రార్ధన చేస్తుటా రని తెలిపారు. ఈ స్మశానవాటికల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల చెత్తతో అపరిశు భ్రంగా మారాయని, పెరిగిన పిచ్చి చెట్లను తొలగించాలని వారు కోరారు.దీనికి డీసీ రాజు సానుకూలంగా స్పందించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# ద బెస్ట్ ఆంకాలజిస్ట్ అవార్డు - 2025 ఎంపికైన క్యాన్సర్ ప్రొఫెసర్లు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 25 సంవత్సరాలుగా క్యాన్సర్ రహిత సమాజ స్థాపనకు పాటుపడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ గీతా నాగశ్రీ ,ప్రొఫెసర్ బి. ఉమాకాంత్ గౌడ్, ప్రొఫెసర్ జోసఫ్ బెంజిమెన్ లు ద బెస్ట్ ఆంకాలజిస్ట్ అవార్డు 20 25 కు ఎంపిక అయ్యారు. వీరికి ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా అవార్డును ఫిబ్రవరి 4న ప్రధానం చేయనున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్. రాజనారాయణ ముదిరాజ్ మరియు సెక్రెటరీ జనరల్ డాక్టర్ కె.పి హేమంత్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురు ప్రొఫెసర్లను ఎంపిక చేశామని అన్నారు. ఉదయం 11 గంటలకు కోటిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ లోని దర్బార్ హాల్లో జరిగే కార్యక్రమంలో ప్రముఖులు అందజేయనున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని మరియు ప్రముఖ విద్యావేత్త మరియు జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృాఎద్ధి మండలి సభ్యులు లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి లు ప్రసంగిస్తారన్నారు ఈ సందర్భంగా విద్యార్థినిలతో క్యాన్సర్ వ్యాధిపై ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ గీత నాగశ్రీ గత 25 సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధి నివారణకై గర్భాశయ, అండాశయ మరియు రొమ్ము క్యాన్సర్లతో సహా అన్ని రకాల గైనకాలజీ క్యాన్సర్ శస్త్ర చికిత్సనిపుణులు జాతీయ, అంతర్జాతీయ దేశాలలో క్యాన్సర్ పై ఎన్నో సదస్సులో పాల్గొని ప్రజలను జాగృాఎతి పరిచారు. హైటెక్ సిటీ లోని కేర్ ఆస్పత్రిలో సీనియర్ గైనకాలజీ సర్జికల్ ఆంకాలజిస్ట్ గా సేవలందిస్తున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ బి ఉమాకాంత్ గౌడ్ ఎం ఎన్ జే ప్రభుత్వ క్యాన్సర్ రీజనల్ క్యాన్సర్ సెంటర్ హైదరాబాద్లో క్యాన్సర్ చికిత్స నిపుణులు గత 25 సంవత్సరాలుగా నిరుపేదలకు ప్రత్యేకించి తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చే క్యాన్సర్ రోగులకు ఓపికతో వ్యాధిపట్ల అవగాహన కల్పించి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. ప్రొఫెసర్ జోసేఫ్ బెంజిమెన్ రేడియాలజీ ప్రొఫెసర్ గా ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో సీనియర్ రేడియాలజీ గా సేవలందిస్తున్నారు. ఎంబిబిఎస్ ఎండి తర్వాత డిగ్రీలు పూర్తిచేసి క్యాన్సర్ నిర్మూలన నివారణకై ఎనలేని కృాఎషి చేస్తున్నారు. క్యాన్సర్ వ్యాధిలో వ్యాధితో రేడియో థెరపీ టెక్నిక్ ను ఎండి చదివే వైద్య విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఆంకాలజీలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ లో రేడియేషన్ ఆంకాలజీ సభ్యులుగా ఉండి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు ఎన్నో పరిశోధనా పత్రాలు క్యాన్సర్ రేడియేషన్ లో జరిగిన సదస్సులో సమర్పించారు. నిరుపేద ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే క్యాన్సర్ రోగులకు మంచి సలహాలు సూచనలు మనో మనో ధైర్యాన్ని ఇచ్చారు వారికి జాగృాఎతి పరిచి క్యాన్సర్ రోగ నివారణకు కృాఎషి చేస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది..

**- తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇస్తే...**
**- రాష్ట్రానికి మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్..**
**- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్..**

దుబ్బాక/అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మొండి చేయి చూపడం దారుణమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్న తెలంగాణ ప్రజలన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మొదటి నుండి వివక్ష చూపుతుంది అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనమని తెలిపారు. తెలంగాణకు అన్ని రంగాలలో కేంద్ర బడ్జెట్ అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవయోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారనితెలిపారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. సిద్దిపేట జిల్లాలో రైలు రోడ్లు నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ముకాసేలా ఉందని అన్నారు.

# అకస్మిక తనిఖీ చేపట్టిన పాంపాడ్ మిషన్ భగీరథ ఉన్నతాధికారులు

- **తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత**
- **పాంపాడ్ మిషన్ భగీరథ తాగునీటి వనరులపై పరిశీలన**

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని పాంపాడ్ గ్రామ సివార్ లో ఉన్న మిషన్ భగీరథ ప్రాజెక్టు ను శనివారం నాడు అకస్మిక తనిఖీలు చేపట్టిన ఐదు జిల్లాలకు అధికారిగా ఉన్న సిఈ వెంకటేష్ అనంతరం తాగునీటి సమస్యపై ఆరాతీశారు.నీటి పరిశుద్ధతను పరిశీలించారు.అంతే కాకుండా భగీరథ నీరు ఎన్ని మండలాలకు సరఫరా అవుతున్నాయనే విషయంపై ఆరాతీశారు.ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథకు సంబంధిత మోటర్ పరికరాలను పరిశీలించారు.తాగునీటి సరఫరా కీలకమైనదిగా పేర్కొన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కార్మికులకు సూచించారు.తాగునీటి సరఫరాలో సమస్యను అడిగి తెలుసుకున్నారు.తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని తెలిపారు.నదిలో నిల్వాగా ఉన్న నీటిని పంపింగ్ చేసి ప్రజలు త్రాగే విధంగా అవసరాలకోసం వినియోగించుకోవాలని అన్నారు.మిషన్ భగీరథ కార్మికులు సమన్వయంతో పని చేసి తాగు నీటి సరఫరాకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆకాంక్షించారు.అనంతరం ఫిల్టర్ హౌస్లో నీటిని శు



ద్ధి చేసే బేడ్లను,పంపింగ్ మోటార్లను తనిఖీలు చేసి పరిశీలించారు. గ్రామాల్లోకి సరఫరాను సక్రమంగా చేయాలని ఆదేశించారు.ఆయన వెంట జిల్లా మిషన్ భగీరథ అధికారులు ఎస్సి రఘువీరా, ఈ ఈ విజయలక్ష్మి, డీ ఈ నాగేంద్రబాబు, ఏఈ అనిల్ కుమార్ భగీరథ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, సూపర్వైజర్ సిద్దు, విద్యుత్ ఆపరేటర్ లింగయ్య, ఇంటెక్ వెల్ ఆపరేటర్ శిద్దారెడ్డి, మల్లేష్, తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండిచేయి - సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్




పటాన్ చెరు మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపించిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం సీఐటీయూ పటాన్ చెరు కమిటీ ఆధ్వర్యంలో పటాన్ చెరు శ్రామిక భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ.. నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక రంగాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం 50.65 లక్షల కోట్లతో బడ్జెట్ను ప్రవేశపెట్టిందని అన్నారు. కానీ ఇందులో 22 శాతం లోటు బడ్జెట్ ఉందని అన్నారు. ఈ బడ్జెట్ ధనవంతులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని తెలిపారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసం కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయల పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి హాని కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని చెప్పారు. ప్రస్తుతము ఉత్పత్తి రంగంలో పనిచేసే కార్మికులకు తీవ్రమైన భారాలు మోపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎనిమిది గంటల పని విధానాలనే కొనసాగించాలని, కార్మికులకు కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వలన కార్మికులకు రైతులకు వ్యవసాయ కూలీలకు ఎలాంటి లాభం చేకూర్చలేదని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యా వైద్య రంగాలకు బడ్జెట్లో తగిన కేటాయింపులు చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన సామాన్య మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు. అందుకోసం బడ్జెట్లో కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని వ్యవసాయ కూలీలకు తగిన కేటాయింపులు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.పాండురంగారెడ్డి, బి.నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు శ్రీధర్, నరేందర్, మూర్తి, అశోక్, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రానికి చెందిన లంబాడి రవీందర్ తండ్రి శక్య వయసు 27 సంవత్సరాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యం బారిన పడి కడుపునొప్పి భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కొల్చారం పోస్ట్ ఆఫీస్ నందు బిపిఎం గా విధులు నిర్వహిస్తున్నారు లంబాడి రవి కండ్లకు పస్కలు అయినందున చాలా హాస్పిటల్లో చూపించుకోవడం జరిగింది చూపించినా తగ్గలేదు అట్టిపసకల వలన లివర్ పాడయి కడుపులో నొప్పి వస్తుంది అట్టినొప్పి భరించలేక శుక్రవారం నాడు ఉదయం 11 గంటల సమయంలో తన ఇంట్లో ఏదో గుర్తుతెలియని పురుగుల మందు సేవించడం జరిగింది ఇట్టి విషయాన్ని తన భార్యతో తెలుపగా తన భార్య మరియు కుటుంబ సభ్యులు అందరూ కలిసి వెంటనే చికిత్స నిమిత్తము మెదక్ ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వెళ్లడం జరిగింది ప్రథమ చికిత్స అనంతరము డాక్టర్ సలహా మేరకు మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్ బహదూర్ పల్లి లో గల ఎస్వీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి అడ్మిషన్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం నాడు ఉదయం 06.10 గంటల సమయంలో లంబాడి రవీందర్ మరణించినాడు. మృతుడికి పస్కలు అయి కడుపులో నొప్పి రాగా అట్టినొప్పి భరించలేకనే ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి నందువల్లనే చికిత్స పొందుతూ మరణించాడు అట్టి మృతదేహాన్నిమెదక్ ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు



నిమిత్తము శవాన్ని తన కుటుంబ సభ్యులకు అప్పగించినది. ఎఫ్ఐఆర్ ఏఎస్ఐ తారా సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఎస్ఐ రంజిత్ రెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి శనివారం కౌడిపల్లి మండల కేంద్రంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. అదే సమయంలో నర్సాపూర్ నుండి మెదక్ వైపు వస్తున్న బైక్ ను ఆపి అనుమానం వచ్చి బ్రీత్అనలైజర్ ను పెట్టి తనిఖీ చేయగా పాజిటివ్ వచ్చిందని ఇతను అంబర్ సింగ్ పాపన్నపేట్ మండలం ఆచన్నపల్లి తండా కు చెందినవాడని తెలియజేశారు. ఈ మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసుకుని తనకు కౌన్సిలింగ్ నిర్వహించి జాగ్రత్తలు తెలియజేసి పంపించామని ఏఎస్ఐ విఠల్ తెలిపారు.

# నేడు మంబోజిపల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం.

**- భక్తుల కోరికలు తీర్చే కొయ్యగట్టు మల్లన్న స్వామి దేవాలయం**
**- నేటి నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు జాతర ఉత్సవాలు**







మెదక్ / కౌడిపల్లి మేజర్ న్యూస్: మెదక్ మండలం మంబోజిపల్లి శివారులో గల శ్రీ మల్లన్న స్వామి దేవాలయంలో నేడు శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతున్నట్లు ఆలయ వ్యవస్థ వంశపారంపర్య అర్చకులు, ఆలయ నిర్వాహకులు మల్లన్న స్వామి తెలియచేశారు. నేటినుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు జాతర మహోత్సవం ఉంటుందని శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని కళ్యాణం ప్రతి సంవత్సరం మాఘ మాసంలో మొదటి వారంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి వారం నుండి మంగళవారం వరకు ఘనంగా జాతర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో భాగంగా పూజలు , అభిషేకములు, యజ్ఞాలు , బండ్ల ఊరేగింపు, అగ్నిగుండాలు, బోనాలు చెల్లించుట జరుగుతుందని అన్నారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి కృపను పొందగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. కోరికలు తీర్చే మల్లన్న స్వామికి మొక్కలు తీర్చుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో జిల్లాలోని పలు మండలాల నుంచి వస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర కార్యక్రమాలు నేడు ఉదయం 5:30 నుండి దిష్టి కుంభము , ఆలయ సంప్రోక్షణ అఖండ జ్యోతి ప్రజ్వలన, బ్రహ్మ కలశ స్థాపన, గణపతి పూజ, నవగ్రహ పూజ అనంతరం శ్రీ స్వామివారి విశేషంగా గంగ యమునా సరస్వతి పుణ్య నదుల జలాలతో ఏకాదశ రుద్రాభిషేకము సహస్ర బిల్వార్చన జరుగుతుందని ఇదేరోజు సాయంత్రం బండ్లు ఊరేగింపు ఉంటుందని కూడా అన్నారు. మూడవ తేదీ సోమవారం నాడు ఉదయం ఏడు గంటల నుండి శ్రీ స్వామి వారి పంచామృతాలతో మహాన్యాస పూర్వ రుద్రాభిషేకము బిల్వార్చన ,శివ జప యజ్ఞము తీర్థ ప్రసాదములు అనంతరం అన్నదానము కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు అగ్ని గుండము శ్రీ స్వామివారి బోనాలు చెల్లించుట జరుగుతుందని తదుపరి రుద్రాభిషేకము బిల్వార్చన నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు . అదేవిధంగా రాత్రి 9 గంటలకు శ్రీ మల్లన్న ఒగ్గు కథ చెప్పబడును కూడా అన్నారు. ఫిబ్రవరి 4 మంగళవారం రోజు ఉదయం ఏడు గంటలకు రుద్రాభిషేకము శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు చెల్లించుటకు మంత్రపుష్పం ఆశీర్వచనము అవబృత స్నానము శాంతి మంత్రాలు తీర్థ ప్రసాదల వితరణము ఉంటుందని అన్నారు. కావున ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి వారి కృపను పొందగలరని ఈ సందర్భంగా తెలియజేశారు.